

# అపరాజిత

పి. కృష్ణమోహన్

హేయమైనది, నిస్సారమైనది అంటూనే జీవితంలో అడుగుపెట్టమని బోధిస్తుంది తనది కాకపోయినా తనమీద మమత చంపుకోలేకపోయిన ఆ అల్లరి పిల్ల.

తన తప్పు లేకపోయినా శిక్ష అనుభవిస్తూ, దుఃఖాన్ని ఆనందాన్ని కూడా తనలోనే ఇముడ్చుకొని, స్వల్పకాలమే అయినా జీవితంలోని ఆనందం అంతా అనుభవంలోనికి తెచ్చి, ఇట్టే తనను ఏకాకిని చేసిపోయింది ఆ అమాయిక.

శాంతికోసం అన్వేషణ సాగిస్తూ పయనిస్తూ ఉంటే మరొకటా?

---

వెలుగు చీకట్లు మిళితమైన నీడ నేల మీద అలుముకుపోతున్నది. కిటికీలోనుండి తూర్పున సూర్యుడు నల్ల మబ్బులతో తన రాగాన్ని రంజితము చేయలేక నీల్గుతున్నాడు. వేపచెట్టు చిటారి కొమ్మమీద చిలుక బూజు పట్టిన ఆకాశంవైపు తుర్రుమన్నది.

చిరుగాలికి చెదిరిన జుట్టు చిందులాడుతున్నది. గరుకు బుగ్గమీదనుండి కన్నీరు జారిపోయింది. కొందరి కన్నీటికి విలువ ఉన్నది. కాని అభాగ్యుల కన్నీటికి సానుభూతి కూడ కరువే!

నిబిడీకృతమైన భయాందోళనలు ఆనందాన్ని హరిస్తాయి. ఆనందాలకు, విషాదాలకు, వెలుగు నీడలకు నిలయం జీవితం. మసిబారిన అద్దంలో ప్రతిబింబం, బండబారిన హృదయాన్ని కూడ భయపెట్టుతుంది. వెలుగు చీకట్లు చెరలాడుతూ, దూరంగా నిలుచున్న బాటసారి హృదయంలో ఆశను రేకెత్తిస్తాయి. అనుక్షణం విఫల మనోరథుడయ్యేకన్న ఆశతో ఆనందంగా మనగలుగుతాడేమో! అప్పుడు హృదయ పరితాపం కొంతవరకు చల్లారుతుంది.

చిన్నతనంలో సూటిఅయిన చిలిపి కండ్లు, కోలముఖం భారతి తనకన్న ఐదేండ్లు చిన్నది. అల్లరిలో తనకన్న చాలా పెద్దదే! అప్పుడు అనుకొనేవాడు తనొక పెద్దవాడైపోయినట్లు; భారతి గడుగ్గాయి తనాన్నే అతి ఓర్పుతో సహిస్తున్నట్లు. కాని కాలం మారిపోయింది. ఇప్పుడు భారతి తనకన్న చాలా పెద్దదయిపోయింది. చిన్న పిల్లవాడికి చెప్పినట్లు పాఠాలు వల్లిస్తూంటుంది.

కుంకుమ రేఖల శోభ, గోళ్ళలో గోరింటాకు నున్నతనం, ముఖంలో పచ్చపువ్వుల వెన్నెల, పారాణి కాళ్ళు, జడముడిలో వయ్యా



## అపరాజిత

తంగా కూర్చుని పలకరిస్తున్న పువ్వులు, బంగారు వంకీ గాజులమధ్య గాజుగాజుల గలగల సవ్వడి, గులాబి రేకుల్లాంటి పెదవులనుండి వెలువడే చిరునవ్వులు చూస్తూంటే తనొక యింటివాడయి యింటి పట్టునే కూర్చోవా లనిపిస్తూంటుంది. అలాంటి ఆరాధ్య దేవతను ప్రక్కన పెట్టుకొని ఫొటో తీసుకొని యింటి ముందు ప్రేలాడ కట్టుకోవాలని వూహ కలుగు తుంది. ఏలాంటి అస్ఖలిత బ్రహ్మచారి అయినా కోరికలతో సతమతమవుతాడు.

భారతి అంటూంటుంది: "గతంలో ఆనం దపు స్మృతులు మధురంగా ఉంటాయి. రాను రాను జీవితం నిస్సారంగా తయారవుతుంది. అనుక్షణం నరకానికి చేరువవుతూంటాం. ఎండమావులను తరుముకొని పయనించే బాట సారులం. ఎక్కడో అగమ్యమైన స్థానంలో మన ప్రయాణం నిలిపివేస్తాం—" అని.

చింతపువ్వులతో కొట్టుతున్నప్పుడు అనహా యంగా, అమాయికంగా జాలికొలిపే కండ్లతో కన్నీరు కార్చే ఆ పిల్లేనా యింత వేదాంతం వల్లిస్తున్నదని ఆశ్చర్యం కలుగుతూంటుంది మహీపతికి.

"మహీ, మీ చెల్లెల్ని చూడాలని ఉన్నది" అని కొంటెగా ముఖం పెట్టుతుంది భారతి.

"నాకు చూపించాలని లేదు" అంటాడు మహీపతి మామూలు ధోరణిలో.

"ఇలా ఎన్నాళ్ళు పెండ్లి చేసుకోకుండా ఉండిపోతావూ?"

"హేయమయినది, నిస్సారమైనది జీవిత మని మళ్ళీ దాంట్లోనే నన్ను ఎందుకు అడుగు పెట్టమని చెప్పతావు భారతీ?"

"నిజమైన ఆనందాన్ని, అనుభవాన్ని, మమతను, మాధుర్యాన్ని చవిచూసి అనుభ వించేది ఆక్షణాలలోనే. అయినా అనుభవాలకు వెళ్ళిపుట్టాలి" అని నిట్టూర్పు విడిచేది భారతి.

మహీపతి ఆ ముత్తయిదువువైపు దీక్షగా చూసేవాడు. "నిన్ను చూడగానే పెండ్లి చేసు కోవాలని బుద్ధి పుట్టుతుంది. కాని నీవు వెళ్ళి పోయాక ఆ కల కరిగిపోతుంది."

మీనాలవంటి నేత్రాలలో ముత్యాలలాంటి నీటి బిందువులు నిలిచి మెరుస్తూంటే తనను గూర్చి ఆలోచించేవారు కూడ ఉన్నారు అను కుంటాడు మహీపతి ఆశ్చర్యంగా.

చిన్నప్పుడు చెట్టాపట్టాలు వేసుకొని ఆల యం ప్రక్కనుండి చెరువుమీదుగా వేప చెట్టు నీడలో పోతూ రాళ్ళు విసురుతూ, మన్ను కాళ్ళతో లేపుకుంటూ వచ్చీ రాని అల్లరితో కాలం గడిపే దినాలు జ్ఞాపకాలలో దొర్లిపోతున్నాయి.

సంవత్సరం బుల్లాణ్ణి తీసుకువచ్చి పెద్ద పెద్ద మాటలు అర్థంకాని మూగ భాషలో మాట్లాడిస్తుంది భారతి. "బాబాయికి దండం పెట్టమ్మా!" వాడు జోడించిన చిట్టిచేతులు చూస్తే ఎంతో ముద్దు వస్తూంటాయి. అలాంటి కొడుకు తనకు కావాలి!

భార్యా భర్తలమధ్య చిన్న తగవులాటలు; పెదవివిరుపులు; కను కొలకులలో కబుర్లు; చిరునవ్వులలో చమకులు; దాంపత్య జీవితం ఒక తొలి వసంతం. నవ దంపతులకు ఆ వల పులు అన్నీ స్వప్నజగత్తుల్లా ఉంటాయి.

వలిపెంపు పయ్యెదలలో వయ్యారులను చూస్తూంటే వలపు కలుగుతూంటుంది. జీవి తంలో అంతలోనే విరక్తి, అంతలోనే రక్తి; ఆశ నిరాశలు; వెలుగునీడలు కనిపిస్తూంటాయి. జీవితం మధురంగా ఉంటుంది. అంతలోనే వేదనిపిస్తుంది. ఏదో తీరని వెలితి, ఆరని ఆవేదన మిగిలిపోతాయి చివరికి.

పూల పందిరిలో సన్నాయి మేళాలమధ్య అందమైన అమ్మాయి మెడలో మంగళ సూత్రం కట్టుతూంటే తనెంతో ఉప్పొంగి పోయాడు. తొలినాటి రాత్రి. రావిచెట్టు ఆకుల మధ్యనుండి చతుర్దశి చంద్రుడు తొంగి చూస్తున్నాడు. మహీపతికి ఆడవాళ్ళతో మాట్లాడే అలవాటు లేదు; ఎలా మాట్లా డాలా అని ఆలోచిస్తున్నాడు. నల్లటి మబ్బులు, ఆకుల మధ్యనుండి చంద్రుడు మీదకు పరు గెత్తుతున్నాడు.

సన్నగా, తెల్లగా పొడుగ్గా ఉన్నది ఆమె. మల్లెపువ్వులా ఉన్నది. నొక్కుల జుట్టు చంద్ర బింబంమీద పరుగెత్తుతున్న కారు మేఘాల్లా ఉన్నాయి. తీర్చి దిద్దిన కనుబొమ్మలు, విశాల మైన కళ్ళు, గులాబి రేకుల్లా గాలికి కదులు తున్న పెదవులు, ముత్యాల్లాంటి పళ్ళవరుస. అందమైన ఆడపిల్ల; అందులో పడుచుది. మెల్లగా కళ్ళల్లోకి చూసింది. మెరుపుతీవెల్లా ఆమె విశాలమైన కళ్ళు వెక్కిరించాయి. జీవి తంలో తొలి మధురానుభూతి; ఓరచూపులు గుండెల్లో వాడితూపుల్లా దూసుకుపోతున్నాయి. సిగ్గుతో ఎరుపెక్కిన చెక్కిళ్ళు, పెదవులు వింత కాంతిని, సోయగాన్ని వెదజల్లుతున్నాయి.

"శ్యామలా" అన్నాడు మహీపతి మెల్లగా.

శ్యామల ముఖం పైకెత్తింది. కండ్ల వెంట నీళ్ళు జలజల రాలాయి. పెదవులు కదులుతున్నాయి. కాని నోట మాట రావటం లేదు. "క్షమించ" మన్నట్లు పాదాలపై పడ్డది.

న్యాయం, తీర్పు అనేవి మానవుని దృష్టిలో అయోమయంగా నిలబడిపోతూం టాయి. కర్తవ్య విమూఢునిగా చేసిన అకా ర్యం మనస్సును కలత పెట్టుతుంది. మానవు డెంత చలించకుండా ఉందామనుకున్నా మనస్సు మాత్రం అనుక్షణం విచలితమవుతూంటుంది.

"విధాత ఒక్కొక్కళ్ళకు ఒక్కొక్క విధంగా శిక్ష విధిస్తూంటాడు. మంచి చెడు గూర్చి ఆలోచించటానికి ఆయనకు తీరిక ఉండదు కాబోలు. నీ తప్పు కాదు శ్యామలా అది క్షమించటానికి." శ్యామలను హృద యానికి హత్తుకున్నాడు. మూగ భాషలో ఆమె తన హృదయాని కేదో చెప్పుతున్నది. "శ్యామలా, నీవు మాట్లాడకపోయినా నీవు మాట్లాడుతున్నది నాకు తెలుసు."

కాటుక కండ్లలో నీరు కృతజ్ఞతతో కలిసి మెరుస్తోంది.

భారతి చిన్నబాబు శ్యామల ఒళ్ళో ఆడు కుంటున్నాడు. ఆ రెండు మూగ జీవాలు తమ భాషలో ఏవో ఉల్లాసంగా కబుర్లు చెప్పు కుంటూ కేరింతలు కొట్టుతున్నాయి. జీవితాలు కథలయినప్పుడు కథలే జీవితాలవుతాయి. దూరంగాఉన్న శ్యామలను చూస్తూంటే తన జీవితం కట్టుకథలా, మధురమైన కావ్యంలా కనుపిస్తోంది మహీపతికి.

"మా చెల్లెలు నీయంత గడుసుది కాదు అనుకుంటాను?" అని ప్రశ్నార్థకంగా చూసింది భారతి.

"లేదు కాని మొత్తానికి నీయంత గడు సుదే!"

అందరూ నవ్వారు. "ఓస్, నాకూ తెలును" అన్నట్లు శ్యామల ఒళ్ళోఉన్న పాపకూడా నవ్వాడు.

శ్యామల తండ్రి ఏదో పెద్ద తప్పు చేసిన

### అదీ ఒక పాయింటే!

*ఒక రైలుబండిని దొంగలు దారిలో ఆపి దోచుకుంటున్నారు. ప్రయాణికులు కిమ్మనకుండా ఉన్న దంతా అప్పచెబుతున్నారు.*

*ఒకానొక ట్రావెలింగ్ సేల్స్ మన్ జేబులోంచి 300 రూపా యలు తీసి మరో జేబులో దోపు కుంటూ తతిమ్మా మొత్తాన్ని దొంగ లకు ఇచ్చివేశాడు.*

*"అదేమిటి, కొంత మిగుల్చు కున్నావు" అని దొంగలు అడిగారు.*

*"అది కంపెనీ డిస్కౌంటు" అన్నాడు ఆ సేల్స్‌మన్.*

—సిహెచ్. ఎల్. సురాగ్ (ధర్మవరం)

వాడిలా నిలుచున్నాడు. "నాయనా, మహీ పతీ, నీవు మా పరువు, మర్యాద కాపాడావు. కర్మ కాలిదీ శ్యామల మూగదై పుట్టింది. జీవితంలో ఎవ్వర్నీ దగా చెయ్యలేదు. శ్యామల భవిష్యత్తుకోసం అపని చెయ్యవలసి వచ్చింది. తరువాత ఈ మూగ సంబంధం మీమధ్య ఎలా నడుస్తుందో............"

మహీపతి మాట్లాడలేదు. మౌనంగా వింటు న్నాడు. వృద్ధాప్యంలో మనో చాంచల్యం, చిత్త క్షోభ ఆయన్ను కలవరపరుస్తున్నాయని వూరుకున్నాడు.

టేబుల్‌మీద గడియారం హృదయంలా గాభరాగా కొట్టుకుంటున్నది, బద్ధకంగా అవ లిస్తూ కిటికీలోనుండి తూర్పున తెల్లరేఖలు చూస్తున్నాడు మహీపతి. ప్రక్కమీద సెంటు వాసనలు వస్తున్నాయి. శ్యామల జడలో నలిగి పోయిన గులాబిరేకులు చిందరవందరగా పరుపును కావలించుకున్నాయి. మహీపతిని మధుర స్మృతులు గజిబిజి చేస్తున్నాయి. బూరుగదూది తలగడలో తలదూర్చి నెమకటి ఆనందాన్ని నెమరువేసుకుంటున్నాడు. ఎదురుగా పెండ్లినాటి ఫోటో కనిపిస్తున్నది. అంత అందమైన, అణకువఅయిన అమ్మాయిని ఎవ్వరూ మూగ దనుకోరు; తను అనుకోడు— శ్యామల మూగదని. కాని మూగదే ఆమె.

నా కింత కవిత్వం వస్తువున్నట్లు ఎంతో గొప్పగా పేర్చి కూర్చి ఆమె ముగ్ధ మోహన రూపాన్ని ఒక కవితగా రూపొందించుకొని వచ్చి శ్యామల దగ్గర తెగ వాగేసేవాడు. దానికి మెప్పు వస్తుందేమోనని ఆదుర్దా పడేవాడు. సమాధానం రాకపోయేటప్పటికి మహీపతికి మండుకొచ్చేది. కోపంతో అరిచేదా మనుకొనే వాడు. జాలిగా చూస్తున్న శ్యామల కండ్లు చూడగానే ఏదో జ్ఞాపకం వచ్చినవాడిలా తప్పు చేస్తున్నట్లు బాధపడిపోయేవాడు. శ్యామలను హృదయానికి హత్తుకొని పెదవులను పెద వులతో కలుపుతూ "ఈ పెదవులలోనుండి మాటలు వస్తే నేనీ లోకంలో విహరించేవాణ్ణి కాదు శ్యామలా" అనేవాడు.

శీతాకాలం నిద్రమత్తు ఇంకా వదల్లేదు. పరుపుమీద అటు యిటు దొర్లుతున్నాడు. బల్లమీద కాఫీ కప్పు చప్పుడు; తన నీవు మీద గాజుల చప్పుడు; అంతా అంత విశృంఖలంగా ఉన్నది. ప్రక్కకు తిరిగి చూశాడు మహీపతి. పొరపాటున అవనికి దిగివచ్చిన అప్సరసలా ఉంది శ్యామల. నోరుగల భార్యలా "కాఫీ చల్లారిపోతుంది లేవండి" అనే మాటి విరువు లతో లేపదు శ్యామల. ఆ ప్రేమ మకరందం లోని శీతల సుగంధం, ఆ సౌమ్యం, ఆ వినయం అనుభవంలోనికి రాగా తన్మయుడవు తూంటాడు. హృదయం దరికి ఏదో దగ్గర బంధువు వచ్చినట్లుంటుంది. అన్ని ఆజ్ఞలా కండ్లతోనే యిస్తుంది ఆమె.

శ్యామల ఒక రోజు పుట్టింటికి వెళ్ళింది. అంతే, మళ్ళీ తిరిగి రాలేదు. మహీపతి నిజంగా పిచ్చివాడై పోయాడు. కోరుకున్న ప్రతి వస్తువూ చేతిలోనుండి జారిపోతే మనస్సు విపరీతమైన బాధకు గురి అవుతుంది. తన శ్యామలను దేవుడు అంత త్వరగా ఎందుకు తన దగ్గరకు తీసుకున్నాడు?

జీవితంలో క్షణం మాత్రం ఆనందాను భూతి మెరుపులా మెరిసిపోయింది. కమల ముందు అవతరించి మరుక్షణం మాయ మయింది. ఒక్కసారి అంతా కనిపించి తిరిగి అంతలోనే ఏమి లేనట్లయింది. మిథ్యాజగత్తు అంత మాయ. ఆ మాయలోనే మోహం, వ్యామోహం. అంతా భ్రమ.

వేదాంత చర్చలో దేవుని ఉనికి విమర్శన లలో మునిగి తేలుతున్నాడు మహీపతి. ఆస్తిక నాస్తికతలలో ఏది తనకు ధ్యేయమో ధృవ పరుచుకోలేకపోతున్నాడు. ఇవన్నీ కేవలం శ్యామ లను మరిచిపోవటానికే. కాని ఆ జాలి కళ్ళు అతని కళ్ళలోనే అనుక్షణం మెదులుతూం టాయి.

* * *

"ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నావు?" అన్నాడు రఘు తన ధోరణిలో.

"ఏమీలేదు. సుఖాలు దుఃఖాలు లేని నా ఈ జీవితం గూర్చి ఆలోచిస్తున్నా."

"అయితే పూర్తిగా సన్యాసివయిపోయా వన్నమాట."

"అదే కాలేకుండా ఉన్నాను. వేషాన్ని మార్చుకున్నా మనస్సును మాత్రం మార్చుకో లేకపోయాను. దూరదూరంగా దేవుడు దర్శన మిచ్చీ ఇవ్వక మాయమవుతున్నాడు" అని నిట్టూర్పు విడిచి మహీపతి మళ్ళీ చెప్పటం ప్రారంభించాడు... "పరిసరాలమీద ప్రేమ, మమత చంపుకోలేకుండా ఉన్నాను. చిన్నప్పుడు భారతిని ప్రేమించాను. ఆమెకు పెండ్లయి పోయింది. భారతి నా మనసుకు గాయంచేసి మాయమయింది. అనుకోకుండా నా ఈ జీవిత నాటకంలోనికి శ్యామల ప్రవేశించి భారతిని తెరవెనక్కునెట్టి ఆ ప్రేమను తను దొంగిలించింది. ఆ వినయం, విధేయత, నమ్రత నన్ను పూర్తిగా వశపరుచుకున్నాయి. నాలో ఆ చిలిపి కళ్ళకన్న ఈ జాలి కళ్ళే చెరగని ప్రేమముద్ర వేసిపోయాయి.

"రఘూ, నీకు ఒక రోజు శ్యామలలో పరి చయం చేశాను. నీవు 'నమస్కారం' అన్నావు. ఆమె చేతులు జోడించి వూరుకున్నది. నీవు పరిహాసానికి 'మా చెల్లెలు మూగదిలా ఉన్నదే' అన్నావు. 'నిజమే' అన్నాను నేను. ఆ తరువాత శ్యామ లెంతగానో ఏడ్చింది. ఆమె బాధేమిటో నాకు తెలియదు. ఒకనాడు నాతో మంచి

ఆంధ్ర ప్రభ
సచిత్ర వారపత్రిక
తప్పక చదవండి !

నాకాన్
వేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడువ వరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి పరమ హంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదవుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.
8 ఔ. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము
ఇండియన్ మెడిసన్‌హౌస్,
విజయవాడ—2.

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో.
గోపాలపురం తూ. గో. జిల్లా
కుష్ఠు బొల్లి మేహవాద
వగైరా చర్మ సుఖ వ్యాధులకు
శాస్త్రీయ ప్రత్యేక చికిత్స.
ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము
బ్రాంచీలు : నెల్లూరు — కాపువీధి, సికింద్రాబాద్ — 3560 కింగ్సువే

తాంబూలములకు
యాలక్కాయ,లవంగము యిప్పుడు అక్కరలేదు.
రూచి
సుగంధ ద్రవ్య సముదాయము.
పచ్చకర్పూరం, కుంకుమ పువ్వు చేర్చబడినది.
అన్ని కిరాణా కొట్లలో దొరుకును.
కిళ్లీకొట్లలో వాడబడుచున్నది.
½ పౌ. రు. 3—25, పోస్టేజి అదనం.
నానాకాస్మటిక్సు, విజయవాడ—2.

వార్త చెప్పుదామని ఆదుర్దాగా వచ్చి తెల్ల ముఖంవేసి జాలిగా చూసింది నావైపు. అప్పుడు ఆమె కండ్లలో మాత్రం నీళ్ళు నిలిచి పోయాయి. అంత బాధ తనొక్కతే అనుభవించాలి. అంత సంతోషం తనే అనుభవించాలి. ఆమె ప్రేమను ఆమే నింపుకొని ఉంచుకోవాలి. విధాత సృష్టికన్న విధాతే విచిత్రమైనవాడిలా కనిపిస్తున్నాడు.

"జీవితంలో ఎవ్వరినైనా మరిచిపోగలనేమో గాని శ్యామలను మాత్రం మరిచిపోలేను. ఆమెతో ఈ మూడునెలల పరిచయంతోనే మూడు యుగాల ఆనందం నా గృహంలో వెల్లివిరిసింది. కాని నా యింటి దీపం యింక లేదు. అపూర్వ ముగ్ధమనోహరి అకస్మాత్తుగా కారుమొయిల్లో మాయమయింది. ఆ ప్రేమమయి నానుండి శాశ్వతంగా వీడ్కోలు పుచ్చుకున్నది. భగ్న హృదయంతో నేను మాత్రం మిగిలిపోయాను."

నిశ్శబ్దంగా గడిచిపోతూంది. బల్లమీద గడియారం మాత్రం 'టిక్' మంటున్నది.

"వాతావరణం మారుస్తే బాగుంటుం దేమో?" అన్నాడు రఘు.

"శాంతి ఎక్కడ లభిస్తుందో అన్వేషించాలి" అని మహీపతి కళ్ళు మూసుకున్నాడు.

# అపరాజిత

## 2

శారదకు ఇరవైఏండ్లు నిండాయి. ఆమె జీవితంలో ఏ వెలుగురేఖా సూటిగా ప్రయాణం చేయలేదనే చెప్పాలి. నిర్జీవ ప్రతిమలా అలా కూర్చుని పరిపూర్ణ ప్రశాంతత వెల్లివిరిసిన పల్లెటూరి వాతావరణంతో గంటల తరబడి సంభాషిస్తూంటుంది.

రవి శారద భుజాలమీద గడ్డంపెట్టి "ఏమిటే వింతగా చూస్తున్నావు అక్కా అక్కడ ?" అన్నాడు.

శారద వూహా లోకంలోనుండి తేరుకుని "ఏమీలేదు రవీ" అన్నది.

"ఎప్పుడు చూసినా నీ వేదో ఆలోచిస్తూంటావు. నీ వెప్పుడూ విచారంగా ఉంటావు. అలా వుంటే నా కేమిటో యిదిగా ఉంటుం దక్కా."

శారద నవ్వి "ఏమిటో యిదిగా అంటే?" అన్నది.

రవి బుర్ర గోక్కుని "అది తెలియకేకదా ఏమిటో అని వాడింది" అన్నాడు.

తరువాత సంభాషణ కొంత కుంటుపడుతుంది.

"అలా వెళ్ళుదాం రా అక్కా" అని శారద భుజాలు వూపుతాడు రవి.

శారద కదలదు. "వద్దు రవీ. ఇంట్లో నుండి కదలగానే చాలు దారి పొడుగునా ముందూ వెనకా గుసగుసలు, అట్లు, యిటు ఆశీర్వచనాలు, దీవెనలు వర్షిస్తూంటాయి" అని తేలికగా నవ్వేస్తుంది శారద.

రవి అంతా అర్థం అయినవాడిలా "పోనీ అటు పొలాలవైపు పోదాంరా అక్కా" అని వేడుకొంటాడు.

"సరే పద" అంటుంది శారద.

రవి ముందు గెంతుతూ బయలుదేరుతాడు. వెనుక శారద రవి అల్లరి చూసుకుంటూ నడుస్తూంటుంది.

ఆ సుదీర్ఘమైన దినం అలా సమాప్తమవుతూంటుంది. పశ్చిమాకాశ మంతా ఎర్రటి, నల్లటి నీల మేఘ శకలాలతో పులుముకుపోయి ఉంటుంది. అస్తమిస్తున్న సూర్యుని కిరణాలు వాటిని చీల్చుకొని ఎర్రనైవచ్చి తాటి చెట్టుల మీదనుండి దూసుకుపోతూంటాయి. పచ్చ గడ్డిమీద ఆ కిరణాలు గాలికి దొర్లుతూంటాయి. చిలిపి కబుర్లుచెప్పి రవి శారదను నవ్వించటానికి ప్రయత్నిస్తూంటాడు. శారదలో వైరాగ్యం ముదురుతున్నదని రవికి తెలును. అలంకారాలు చేసుకోవటం మానివేసింది ఆమె. బొట్టుతప్ప తల కూడా సరిగా దువ్వుకోదు. తిలకం పెట్టుకున్నప్పుడు శారద పార్వతీదేవిలా, సరస్వతీదేవిలా ఉంటుందని వూహించుకుంటాడు రవి.

"అక్కా, రఘూ అన్నయ్య వస్తున్నాడే!"

శారద తల పైకెత్తింది. ఎదురుగా రఘూ యింకొక అపరిచితునితో వస్తున్నాడు. శారద వెనక్కు తిరిగింది. రఘు త్వరగా వచ్చి కలునుకున్నాడు.

"మహీ, ఈమె నా చెల్లెలు శారద" అన్నాడు రఘు.

"నమస్కారం" అన్నాడు మహీపతి.

శారద అయోమయావస్థలో చేతులు జోడించి వూరుకున్నది. ఈ క్రొత్తరకపు పరిచయ ధోరణి ఆమెకు వింతగా అనిపించింది. మహీపతి రఘువైపు విచిత్రంగా చూశాడు.

"మహీ, నీవు శారద మూగ దనుకొంటున్నావు కదూ? అబ్బో చాలా మాటలు వచ్చు. ఇంటికి పోనీ, నీ పని పట్టుతుంది" అని గట్టిగా నవ్వేశాడు.

ఎర్రనైన సూర్యకిరణాలు శుష్కప్రాయమై ఇంకా తులసి కోటమీద ప్రాకుతూనే ఉన్నాయి. దీపపు ప్రమిద పగిలిపోయిన దొకటి క్రింద పడున్నది దానిముందు. అర్రిలోపలి భాగమంతా నూనెకారి నల్లబడిపోయి ఉన్నది.





గాలికి రేగిన రాలిన పువ్వులు గాలికి అటు యిటు తిరుగుతున్నాయి.

శారద మాత్రం ముందు వెళ్ళిపోయింది. రఘు, మహీపతి యిద్దరూ పల్లెటూరి వాతావరణం గూర్చి వాదన చేస్తున్నారు. రవి కివన్నీ పట్టనట్లు దిక్కులు చూస్తూ నడుస్తున్నాడు.

ఆవేళ చంద్రుడు శారద పెరట్లో పొన్న చెట్టుప్రక్క ఉదయించాడు. శారద కిటికీలో నుండి చూస్తున్నది. వెన్నెల నీడలు ఆటలాడుకుంటున్నాయి ఆకులతో. మంచు బిందువులు ఆకులమీదనుండి రాలిపోతున్నాయి. మహీపతి, రఘు, రవి భోజనంచేసి నిద్రాదేవి ఆహ్వానం మీద ఆమెదగ్గరకు పోయినట్లున్నారు. శారద ఒక్కతే గతాన్ని ఆలోచిస్తున్నది.

"రఘూ, గ్రామానికి పెద్దగా నీకు నేను చెప్పుతున్నాను. విధవ బొట్టు పెట్టుకోవటం, ఆభరణాలు ధరించట మెక్కడాలేదు. పతన మవుతున్నది మీ వంశం. దానికి తగిన ప్రాయశ్చిత్తం చేసుకోవలసి ఉంటుంది. లేకపోతే సంఘంలో స్థానం, గ్రామంలో చోటు ఉండవు."

"పతన మెందుకు అవుతున్నదో?" కోపాన్ని దిగమింగుకుంటూ రఘు ప్రశ్నించాడు.

"సంఘాన్ని, ఆచారాలను, మతాన్ని ఎదిరించి ప్రవర్తించటమే."

"అలా అని మీరు సెలవిస్తున్నారు. పతితావస్థలో ఉన్న సంఘాన్ని, ఆచారాలను త్రోసిపుచ్చిన ఆమె నిజంగా దేవత."

"మూర్ఖంగా మాట్లాడుతున్నావు రఘూ."

"లేదు. ఆమెలో ఉన్న మధురమైన గుణాలు యిక్కడ ఒక్కరి దగ్గరన్నా ఉన్నాయా? స్త్రీకి గాజులు, బొట్టు, పువ్వులు, రంగు చీరెలు ఇవన్నీ సహజంగా చిన్నప్పటినుండీ ఉన్నాయి. మధ్యలో రాలేదు. ప్రకృతికి భిన్నంగా నడిచి అవి వదులుకోవటానికి ఆమె కిష్టంలేదు. వికేశినియై, ఆభరణ విహీన అయివుంటే ఆయన ప్రేతాత్మ ఆ అవతారాన్ని చూసి సంతోషిస్తుందా? మనస్సులోని ప్రేమకు ఆధిక్యాన్ని యిస్తాను నేను. అమాయకురాలి హృదయంలో ఆనందాన్ని చూసి ఆనందించలేని మీరూ మానవులేనా? హృదయంలో ప్రేమ అణుమాత్రమైనా లేదు. జాలి అనేది సుంతైనా లేదు. అన్నీ పోయి అలమటిస్తున్న ఆమె మీ కేమి చేసిందని యింత ద్వేషం? కేశఖండనం చేయించి, మంగళవస్త్ర ఆభరణాలను త్యజింపచేసి మీరు విధవలో కల్పించే వినూత్నమైన వింత ఏమి ఉంటుంది? కాకపోతే ఆమెకు మీకు బాధ ఒకటి మిగులుతుంది."

"పవిత్ర శాస్త్రాలు ఘోషిస్తున్నట్లు మనం నడుచుకోవాలి రఘూ."

"ఆ పవిత్ర శాస్త్రాలను కల్పించింది



పేపర్ కట్టింగ్—జోశ్యులు ఎ. వి. ఎస్. ఆర్. (మంగళగిరి)

మనమే. ఆ శాస్త్రాలే మగువలు వ్రాసివుంటే భార్య చచ్చిన మగవాణ్ణి విప్రస్తుడుగా చేయించేవారు."

శారద తన ముఖాన్ని ఆ గ్రుడ్డి దీపపు వెలుగులో అద్దంలో చూచుకున్నది. "శారదా నీ ముఖంలో ఆ తిలకం ఎంత అందంగా ఉన్నది—" అని ఆయన అనే మాటలు జ్ఞాపకం వచ్చాయి. రవి చెయ్యి గోరు తగిలి తిలకం కనుబొమ్మ దగ్గరకు చారలా జారింది. మధురస్మృతులు జ్ఞాపకంవచ్చి రెండు చేతులలో ముఖం దాచుకున్నది. చేతులు తీసివేసింది. అరచేతిలో మాత్రం నీళ్ళు నిలిచిపోయాయి. ఆ అమాయిక హృదయం బరువుగా తలవ్రాల్చి శూన్యంలోకి చూస్తోంది.

ఆలయంలో విడువక మ్రోగుతున్న గంటలు మహీపతిని లేపాయి. బద్ధకంగా లేచాడు ప్రక్కమీదనుండి. ప్రక్క గదిలో శారద గోపాల విగ్రహం దగ్గర కూర్చుని పూజ చేసుకుంటున్నది. మసక చీకటి. ప్రమిద కాంతి ఆమె ముఖంమీద ప్రసరిస్తోంది. ఆమె ఆర్ద్ర నేత్రాలు అనిర్వచనీయమైన మాధుర్యంతో నిండి ఉన్నాయి.

పరస్త్రీని అలా పరికించకూడదనే భావన, వివేచన మాయమయ్యాయి. మహీపతికి అది పిచ్చివాడి కలలా ఉంది.

రఘు ఆవలిస్తూ లేచి "నాకన్న నీవే ముందు మేల్కొన్నావే?" అన్నాడు కళ్ళు నులుముకుంటూ.

మహీపతి గాభరాపడుతూ "అవును మెలకువ వచ్చేసింది" అన్నాడు.

(తరువాయి 52 వ పేజీలో)

వెనుక దాగిఉన్నా అంత బాధను తనలో ఇముడ్చుకొని, మహీపతి దగ్గర ఉన్నపుడు మాత్రం నవ్వుతూనే ఉంటుంది. ఈ పది రోజులలో తెలియని అప్తబంధు లయి పోయారువారు.

తరువాత కాఫీ రవే తీసుకుని వచ్చి యిచ్చాడు. కాఫీ త్రాగగానే యిద్దరూ మల్లె పందిరిక్రింద కూర్చున్నారు. రంగురంగు కాగితాలు, జిగురు, కొబ్బరి ఈనెలు, దారం తీసుకు వచ్చాడు రవి.

గాలిపటం అంటిస్తూ "రవీ, శారదక్క ఏమి చేస్తూందో?" అని అడిగాడు మహీపతి.

జిగురును గట్టిగా కలుపుతూ "సీరియస్‌గా వంట వండుతూంది. మనకు ఈ వేళ మహా మంచి భోజనం దొరుకుతుందిలే" అన్నాడు రవి.

ఒక్కొక్కరి జీవితాలు ఒక్కొక్క విధంగా గడిచి పోతూంటాయి. కొన్నిటికి కాలం, మానం, కొలత ఏమీ ఉండవు. ఫుట్‌బాల్‌లా ఎవరు ఎటుతన్నితే అటే పయనిస్తూ ఉంటాయి.

"అన్నయ్యా, మన గాలిపటాలు 'రయ్' ని ఎగిరి పోతే మా 'దోస్తు' లంతా తెల్లముఖం వెయ్యాలి. నీ గాలి పటాలు ఎవ్వరు చేశారురా అంటే మా అన్నయ్య మహీపతి అంటాను" అని తీవిగా చెప్పుతున్నాడు రవి.

"రవీ, భోజనం చెయ్యటానికి రండమ్మా" అంటూ శారద పిలుపు.

మహీపతి వెనుకకు తిరిగాడు, కాని శారద కనపడలేదు.

రవీ, మహీపతి కూర్చున్నారు విస్తరాకుల ముందు. అన్నీ వడ్డించి ఉన్నాయి. ఒకరి అవసరం లేకుండా చక్కగా భోజనం చెయ్య వచ్చు. మహీపతి శారదను ఎలాగైనా బయటకు రప్పించాలని అక్కడున్న మంచినీళ్ళు అన్నీ ఖాళీచేసి "దాహం మండిపోతున్నది" అని అరిచాడు.

ఒక చెయ్యి మాత్రం కూజాతో నీళ్ళు తీసుకొనివచ్చి పెట్టింది. ఆ చెయ్యి తాలూకు గొంతుక "రవీ, మంచినీళ్ళు తీసుకొని వెళ్ళి యివ్వు నాయనా" అన్నది.

మహీపతికి కోపం, కన్నీళ్ళు రెండూ ఒక్కసారే వచ్చాయి. అర్ధాకలిగా చెయ్యి కడుక్కొని గదిలోనికి వచ్చేశాడు! శారద ఆపుదామని బయటికి వచ్చిందికాని అప్పటికే మహీపతి వెళ్ళి పోయాడు.

శారద నిర్ఘాంతపోయింది అనుకోని ఈ సంఘటనకు. రవికి ఈ ఘటనలోని అంతరార్థం తెలియక తికమక పడ్డాడు.

మహీపతి మంచం మీద కూర్చుని ఆలోచించాడు. అర్థంకాని ఈ నాటకంలో తన పాత్ర ప్రాముఖ్యం ఏమిటో తెలియటంలేదు.

# అపరాజిత

రఘు లేడు. ఎక్కడికి వెళ్ళాడో? ఎప్పుడు వస్తాడో? ఎవ్వరికీ తెలియదు.

రవి వచ్చాడు గదిలోనికి. "రవీ, నేను సాయంకాలం బండికి వెళ్ళిపోతున్నానని చెప్పు శారదక్కకు" అన్నాడు మహీపతి.

రవి ఈ సంగతి చెప్పడానికి లోపలికి వెళ్ళి అంతలోనే తిరిగి వచ్చాడు.

"ఏమన్నది అక్కా?" అని ఆదుర్దాగా అడిగాడు మహీపతి.

ఏమీ అనలేదన్నట్లు తలూపాడు రవి.



"అవును. శారద నేను శత్రువులమనుకొంటున్నది కాబోలు. వెళ్ళిపోతాను. ఇక్కడ నాకు భోజనం చెయ్యమనేవారు కూడ లేరు."

శారద తలుపుచాటునుండి ఈ మాటల్ని వింటూనే ఉన్నది. బయటకు రాలేక కన్నీళ్ళు కొంగుతో తుడుచుకొన్నది.

పశ్చిమాకాశంలో సాంధ్య నక్షత్రాలు రెండు ఎర్రటి మేఘాలమధ్య తళుక్కుమంటున్నాయి. రఘు వస్తాడేమోనని ఆశగా ఎదురు చూసింది శారద. కాని నిరాశే ఎదురైంది. మహీపతి బెడ్డింగు చుట్టుకుంటున్నాడు. ఆపుదామని ప్రయత్నం చేసింది. కాని ఎలా చెయ్యాలో బోధ పడలేదు.

"రవీ, నేను వెళ్ళుతున్నానని శారదతోచెప్పు."

శారద బయటికి వచ్చింది. మహీపతి బెడ్డింగు చేతిలో పట్టుకున్నాడు. "క్షమించండి అన్నయ్యా" అంటూ శారద మహీపతి కాళ్ళమీద పడ్డది.

"శారదా ఏమిటిది?"

"నామీద కోపం వచ్చి మీరు వెళ్ళి పోతున్నారు కదూ?"

"లేదమ్మా. అలా అని నీవు భ్రమపడుతున్నావు. ఆనందాన్ని అన్వేషిస్తూ పయనిస్తున్నాను. అనుక్షణం లోకంలో దుఃఖమే ఎదురవుతున్నది. ఒక దుఃఖగాథ మరిచి పోవాలనుకుంటే మరొక దుఃఖగాథ కలవర పరుస్తూ కంటికి కనిపిస్తున్నది. అనుక్షణం ఏది మరిచిపోవా లనుకుంటున్నానో అదే జ్ఞాపకం వస్తున్నది. శాంతి లభించడం లేదు. శాంతి ఎక్కడ లభిస్తుందో అదే నా యీ అన్వేషణకు గమ్యస్థానం."

"ఈ అభాగ్యురాలు ఎప్పుడన్నా జ్ఞాపకం వస్తే ఒక్క కన్నీటిచుక్క జాలిగా ప్రేమతో విడువు అన్నయ్యా" అని ముఖం పైకెత్తింది శారద.

గోపాల విగ్రహం ముందున్న ప్రమిద కాంతి ఆమె పచ్చటి ముఖంమీద పడుతున్నది. ఆమె ముఖంలో అందమైన బొట్టులేదు.

"శారదా" అన్నాడు బాధగా మహీపతి.

రవి గాలిపటాలు రెండు తీసుకువచ్చి మహీపతి చేతిలో పెట్టాడు. 'నన్ను జ్ఞాపకమ్ము ఉంచుకో'మని కన్నీళ్ళు కారుతున్న ముఖాని ప్రక్కకు త్రిప్పుకున్నాడు.

తారు రోడ్డుమీద కలుసుకుపోయిన మర్రి చెట్ల మధ్యనుండి వెళ్ళిపోతున్నాడు మహీపతి. వెన్నెల నీడలు అతన్ని అనుసరిస్తున్నాయి. ఒక్కసారి వెనక్కు తిరిగి చూశాడు. శారద కండ్లలో నీళ్ళు మెదులుతున్నాయి. దుఃఖ భారంతో క్రుంగిపోయి శోకమూర్తిలా అవుపిస్తోంది ఆమె. ★